# కాంగ్రెస్ తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలి



కొండమల్లేపల్లి : కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

- ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించాలి
- ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్
- కొండమల్లేపల్లిలో ముఖ్య కార్యకర్తల సమావేశం

కొండమల్లేపల్లి, అక్టోబర్ 20 : కాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టడంతో పాటు, 60ఏండ్ల పాలనలో కరెంట్ కష్టాలు, ప్రజల బాధలు ఎలా ఉండేవో నేటి తరానికి వివరించాలని ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్ కార్యకర్తలు, నాయకులను కోరారు. మండల కేంద్రంలోని సాయికృప ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, బూత్ స్థాయి కమిటీ మెంబర్లు గ్రామాల్లో ప్రతి ఓటరును కలిసి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరించి ఓట్లు అభ్యర్థించాలని కోరారు. కాంగ్రెస్, బీజేపీ ఎత్తులను చిత్తు చేయాలని పిలుపునిచ్చారు. సీఎం కేసీఆర్ కుటుంబ పెద్దలా ఆలోచించి మ్యానిఫెస్టో రూపొందించారన్నారు. నమ్మకానికి మారు పేరు సీఎం కేసీఆర్ అయితే నయవంచనకు మారు పేరుగా కాంగ్రెస్ పార్టీ నిలుస్తుందని విమర్శించారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోతో ప్రజల హృదయాలు ఆనందంతో పొంగుతుంటే ప్రతిపక్షాల గుండెలు జారి పోయాయన్నారు. కేసీఆర్ బీమా ప్రతి ఇంటికి ధీమా, సౌభాగ్యలక్ష్మి వంటి పథకాలను మహిళల కోసం తీసుకొచ్చారన్నారు. గ్యాస్ సిలిండర్‌తో బీజేపీ సెగ పెడితే, సీఎం కేసీఆర్ మాత్రం సిలిండర్‌ను రూ.400కే అందించే నిర్ణయం తీసుకోవడం ఆనందంగా ఉందన్నారు. అసరా పింఛన్లు, రైతుబంధు పెంపు నిర్ణయం అభినందనీయమని పేర్కొన్నారు. తొమ్మిదేండ్ల పాలనలో దేవరకొండ నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో ముందుకు నడిపిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో నిరాటంకంగా కొనసాగుతున్న సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీకి మరోసారి పట్టం కడుతాయని ధీమా వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటు వేసేలా ప్రతి కార్యకర్త, నాయకుడు సైనికుల్లా పని చేయాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కేతావత్ బిల్యానాయక్, మారం రవీందర్‌రెడ్డి, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు కుంభం శ్రీనివాస్‌గౌడ్, రైతు బంధు సమితి మండలాధ్యక్షుడు కేసాని లింగారెడ్డి, జడ్పీటీసీ సలహాదారుడు పస్నూరి యుగేంధర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమావత్ దస్రూనాయక్, పట్టణాధ్యక్షుడు ఎలిమినేటి సాయి, ఉప సర్పంచ్ గంధం సురేశ్, లక్కీదాస్, మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్‌యాదవ్, మాడ్గుల యాదగిరి, లాలూనాయక్, మూడావత్ పాండు, రావుల వెంకటయ్య, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామశాఖ అధ్యక్షులు కార్యకర్తల పాల్గొన్నారు.

## కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి

దేవరకొండ, అక్టోబర్ 20 : బీఆర్ఎస్ గెలుపునకు కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని ఎమ్మెల్యే, పార్టీ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్ కోరారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో నేరేడుగొమ్ము, చందంపేట మండలాల ముఖ్య కార్యకర్తలతో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రతిపక్ష పార్టీల తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక సీఎం కేసీఆర్ అని కొనియాడారు. దేవరకొండ ఖిల్లాపై మరోసారి గులాబీ జెండా ఎగురవేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సమావేశంలో జడ్పీటీసీ కేతావత్ బాలూనాయక్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు లోకసాని తిరుపతయ్య, ముత్యాల సర్వయ్య, ఎంపీపీ సలహాదారుడు బాణావత్ హన్మనాయక్, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు దొండేటి మల్లారెడ్డి, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపీపీ ఏర్పుల గోవింద్ యాదవ్, యాసాని రాజవర్ధన్‌రెడ్డి, గోసుల అనంతగిరి, లక్ష్మణ్‌నాయక్, మోహన్‌కృష్ణ, రవీందర్, కొండల్‌రెడ్డి, శంకర్‌నాయక్, లోక్యానాయక్, శవ్వ నారాయణ పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత

- బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి కిషన్‌రెడ్డి



శాలిగౌరారం : హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొన్న చాడ కిషన్‌రెడ్డి

శాలిగౌరారం, అక్టోబర్ 20 : ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన స్వగ్రామం శాలిగౌరారంలో సీతారామచంద్రస్వామి ఆలయ ఆవరణలో హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠోత్సవంలో ఆయన పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో కిషన్‌రెడ్డి దంపతులు సీతారామచంద్రస్వామి కల్యాణం తంతును జరిపించారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో చాడ హతీశ్‌రెడ్డి, చామల వెంకటరమణారెడ్డి, చాడ లోకేందర్‌రెడ్డి, చామల మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ విజయానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలి

- ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి

పెద్దఅడిశర్లపల్లి, అక్టోబర్ 20 : అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి అన్నారు. మండలంలోని నంభాపురం, పెద్దగట్టు, పెద్ద గుమ్మడం, వద్దిపట్ల, నక్కల పెంట తండా, అజ్మాపురం, మల్లాపురంలో శుక్రవారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రతి గడపకు ప్రభుత్వ పథకాలు అందేలా బీఆర్ఎస్ మ్యానిఫెస్టో ఉందని మరోమారు బీఆర్ఎస్ అధికారంలో వస్తే తెలంగాణ అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వల్లపురెడ్డి, నాయకులు ముచ్చర్ల ఏడుకొండల్, ముత్యంరావు, అర్వపల్లి నర్సింహ, పరమేశ్, తేరా మణిపాల్‌రెడ్డి, నరేందర్, మహేందర్, స్వామి, నాగేశ్ పాల్గొన్నారు.

# నైపుణ్యాలు పెంపొందించుకోవాలి

నడిగూడెం, అక్టోబర్ 20 : విద్యార్థులు నైపుణ్యాలు పెంపొందించుకొని జీవితంలో ఎదుగాలని కరివిరాల మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ షరీఫ్ సూచించారు. వృత్తి విద్యా కోర్సు ఇంటర్న్‌షిప్‌లో భాగంగా 9వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థులకు రిటైల్ కోర్సులో శిక్షణను శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. దసరా సెలవుల్లో 10 రోజుల పాటు 80 గంటల ఇంటర్న్‌షిప్ ప్రోగ్రాం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ప్రోగ్రాంలో 22మంది విద్యార్థులు వారి పరిసర ప్రాంతాల్లో వివిధ రిటైల్ వ్యాపారంలో శిక్షణను పొందుతున్నట్లు తెలిపారు. ఈ ప్రోగ్రాంతో విద్యార్థులకు నైపుణ్యాలు, నిజ జీవిత అనుభవాలతో కూడిన శిక్షణ లభిస్తుందన్నారు. భవిష్యత్‌లో స్వయం ఉపాధి అవకాశాలు పొందేందుకు ఉపయోగపడతాయన్నారు. ఈ నైపుణ్య శిక్షణలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఒకేషనల్ టీచర్ మధు, విజయలక్ష్మి పాల్గొన్నారు.

## గర్భిణులకు పోషకాహారం పంపిణీ

మునగాల, అక్టోబర్ 20 : మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో గర్భిణులకు పౌష్టికాహారం కిట్లను వైద్యాధికారి రవీందర్ శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పౌష్టికాహారం కిట్లను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

# అసత్యాలు ప్రచారం చేయవద్దు

సర్పంచులు, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు కృష్ణార్జున్‌రెడ్డి, మల్లేశ్‌గౌడ్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

నల్లగొండ రూరల్, అక్టోబర్ 20 : నల్లగొండ మండలానికి చెందిన పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు పార్టీ మారుతున్నరని కొందరు అపోహాలు సృష్టిస్తున్నారని, వీటిని ముక్తకంఠంతో ఖండిస్తున్నట్లు సర్పంచులు, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు మన్నె కృష్ణార్జున్‌రెడ్డి, రాజుపేట మల్లేశ్ గౌడ్ తెలిపారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి సారథ్యంలో తాము చేసిన అభివృద్ధిని చూసి గ్రామాల్లో ఓట్లు అడగలేని కాంగ్రెస్ నాయకులు అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డిని ఓట్లతో ఢీకొట్టే శక్తి లేక కాంగ్రెస్ అభ్యర్థి తమపై అసత్య ఆరోపణలు చేయడం సరికాదన్నారు. నల్లగొండ పట్టణంలో రూ.1300కోట్లతో జరుగుతున్న అభివృద్ధి కండ్ల ముందు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ప్రతి ఇంటికి ఏదో ఒక రకంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందాయని తెలిపారు. ఎమ్మెల్యేగా భూపాల్‌రెడ్డి రెండోసారి భారీ మెజార్టీతో గెలిపించేందుకు తామంతా అహర్నిశలు కృషి చేస్తామన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ సీనియర్ మండల నాయకులు బకరం వెంకన్న, సర్పంచులు పబ్బతిరెడ్డి రవీందర్‌రెడ్డి, మామిండ్ల సైదులు, అరవింద్‌రెడ్డి, నాగయ్య, సైదులు,చ శ్రీనివాస్‌రెడ్డి, తిరుమలేశ్, స్వామి, వెంకటయ్య, లక్ష్మారెడ్డి, ఘట్టయ్య, భాస్కర్, జయపాల్‌రెడ్డి, విమలమ్మ, జాన్‌రెడ్డి పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ గెలవాలని జాన్‌పహాడ్ దర్గాలో ప్రార్థనలు



జాన్‌పహాడ్ దర్గాలో పూజలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మునగాల, అక్టోబర్ 20 : బీఆర్ఎస్ హ్యాట్రిక్, ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ రెండోసారి ఎమ్మెల్యేగా గెలవాలని కోరుతూ బీఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ పాషా ఆధ్వర్యంలో నాయకులు జాన్‌పహాడ్ దర్గాలో శుక్రవారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం మాట్లాడుతూ బీఆర్ఎస్ మరోసారి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు బొర్రా వంశీ, నాని, మండలాధ్యక్షుడు బెల్లంకొండ ఉపేందర్, ఉపాధ్యక్షుడు మహ్మద్ ఆసిఫ్, కాపర్తి మణికంఠ, సిద్దెల రాంబా బు, తరుణ్‌రెడ్డి, గడ్డం లక్ష్మీనారాయణ, కొల్లు సతీశ్, వెంకటేష్, నవీన్, సాయి పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొన్న అధ్యాపకులు,విద్యార్థులు

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం

చండూరు, ఆక్టోబర్ 20 : మండల కేంద్రంలోని సత్య ఐటీఐ కళాశాలలో 1997 నుంచి ఇప్పటివరకు చదివి విద్యుత్ సంస్థల్లో ఉద్యోగాలు సాధించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కళాశాల యాజమాన్యం శుక్రవారం నిర్వహించింది. ఈ సందర్భంగా ఉద్యోగాలు సాధించిన పూర్వ విద్యార్థులందరికీ ఎస్ఐ సురేశ్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. పలువురు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తాము ఉద్యోగాలు సాధించి వృద్ధిలోకి రావడానికి కృషిచేసిన కళాశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ కు మేనేజ్‌మెంట్, అధ్యాపకులు, తెలంగాణ ప్రభుత్వానికి వారు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు పెద్దగోని వేణుగౌడ్, ఎండీ షరీపుద్దిన్, మహేశ్, మల్లేశ్ విజయ్, తీగల వెంకటేశ్వర్లు, రామస్వామి, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధుల త్యాగం వెలకట్టలేనిది

- సీఐ వీరరాఘువులు

మునగాల, అక్టోబర్ 20 : స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు వెలకట్టలేనివని సీఐ వీరరాఘువులు అన్నారు. ఆజాదికా అమృత మహోత్సవ్ ఉత్సవాల్లో భాగంగా అమరవీరుల త్యాగాలకు గుర్తుగా తపాలశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన మేరా మట్టి– మేరా దేశ్ కార్యక్రమంలో శుక్రవారం ఆయన పాల్గొని మాట్లాడారు. సూర్యాపేట డివిజన్ తపాలా శాఖ ప్రధాన అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తపాలా శాఖ ఆధ్వర్యంలో అమరవీరుల త్యాగాలకు గుర్తుగా మేరా మట్టి– మేరా దేశ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబీకుల చేతులతో వారి ఇండ్ల నుంచి సేకరించిన మట్టిని ఢిల్లీకి పంపించేందుకు సిద్ధం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ లోకేశ్, హుజూర్‌నగర్ సబ్ డివిజన్ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ సందీప్, కోటయ్య పాల్గొన్నారు.